నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 25 ఏప్రిల్ 2025




# చంద్రన్న పాలనతో అభివృద్ధి పరుగులు

### మార్టూరు సమగ్రాభివృద్ధికి కృషి - ప్రతి గ్రామంలో సమస్యలపై స్పష్టత
### మార్టూరులో చెత్త సేకరణకు రిక్షాలు - పంచాయతీలో చెత్తబుట్టల పంపిణీ
### సులబ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు పంచాయతీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యలు, చేయాల్సిన అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం మార్టూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నూతన సులభ్ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ రిక్షాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటికి చెత్తబుట్టలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపానన్నారు. కోట్లాది నిధులతో అన్ని రంగాలను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందన్నారు. రాష్ట్రంలో కోట్లాది రూపాయల పనులను ఎక్కడికక్కడ



నిలిపివేశారని, దీంతో అభివృద్ధి పూర్తిగా నిలిచిందన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలతో చంద్రబాబు పనులను ప్రారంభిస్తే ఆ పనులన్నింటిని రద్దుచేసి అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన పర్చూరు నియోజకవర్గంలో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిలిపివేసిన ఘనత వైసిపిదేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మళ్ళీ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ప్రజా అవసరాలను అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి పనులు అన్నిటిని పూర్తిచేసే బాధ్యత తనదేనన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని వెల్లడించారు. ఈ సందర్భంగా మార్టూరుకు చెందిన శ్రీరామ్ రామయ్య గోవిందమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు

మిగతా 3లో



# రూ.6.89 కోట్లతో అప్‌గ్రేడ్ కస్తూరిబా కళాశాల

**నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్‌సాగర్**

**పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు**




దర్శి, మేజర్‌న్యూస్: దేశానికి అన్నం పెట్టే రైతును రాజును చెయ్యాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల అని, అందులో భాగంగా వ్యవసాయ రంగంలో పలు విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని దర్శి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నియోజకవర్గం లోని దర్శి, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండల కేంద్రాలలో రూ.6.89 కోట్లతో కస్తూరిభా గాంధీ బాలికల కళాశాల నూతన భవన నిర్మాణానికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ భూమిపూజ

మిగతా 3లో

# గ్రానైట్ పరిశ్రమను ఆదుకోండి

### భూగర్భ గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్రకు వినతి - మంత్రి రవీంద్రతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

పర్చూరు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తుందని, గ్రానైట్ పరిశ్రమ తీవ్ర సంక్షోభానికి గురైందని గ్రానైట్ పరిశ్రమకు అండగా నిలిచి ఆదుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు ఆధ్వర్యంలో గ్రానైట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు భూగర్భగనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందజేశారు.



గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరితో కలిసి నేతలు గ్రానైట్ సమస్యలపై చర్చించారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో మంత్రి దృష్టికి తీసుకొచ్చిన అంశాలు ఇలా.. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్న సమయంలో స్లాబు సిస్టం ప్రారంభ సమయంలో కలర్ గ్రానైట్‌కి 22 క్యూబిక్ మీటర్స్ కు రాయల్టీ గెలాక్సీ సమానంగా రూ.27వేలు నిర్ణయించి వసూలు చేస్తున్నారు. కానీ రాష్ట్రమంతా కలర్ గ్రానైటికి రూ.22వేలు వసూలు చేస్తున్నారు. మా బాపట్ల జిల్లా గ్రానైట్ పరిశ్రమల వారికి 22 మీటర్లకు రూ.22వేలు వసూలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేసి మా పరిశ్రమను ఆదుకోవాలన్నారు. గ్రానైట్ పలకలు విక్రయించే సమయంలో గ్రానైట్ పలకల కొలతలు వేసే క్రమము నందు పొడవు నందు 6 మరియు వెడల్పు నందు 3 అంగుళాల చొప్పున అలవెన్సు (భత్యము) ఇచ్చుట ఆనవాయితీ. మేము గ్రానైట్ పలకల రవాణా చేసే సమయంలో ఈ అలవెన్సును కూడా డిపార్ట్మెంట్స్ వారు (మైనింగ్, జియస్టీ) పరిగణనలోకి తీసుకొని భారీగా ఆపరాధ రుసుములు వేస్తున్నారు. టన్నుకు 140 లేక 150 అడుగులు వస్తుంది. వీటిలో ఏదో ఒక విధముగా డిపార్టుమెంటు వారికి తగు ఉత్తర్వులు ఇప్పించి మా ఇబ్బందులు తొలగించాలన్నారు. ప్రస్తుతం

మిగతా 3లో



# విమానాశ్రయ స్థలాన్ని పరిశీలించిన జేసి గోపాలకృష్ణ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: అల్లూరు గ్రామ పరిధిలో విమానాశ్రయ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల్ కృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం సాయంత్రం ఎయిర్ పోర్ట్ అధారిటీ ఆఫ్ ఇండియా వారి ఫీజుబిలిటీ రిపోర్ట్ అనుసరించి భూసేకరణ ప్రక్రియను ప్రారంభించడం కోసం జాయింట్ కలెక్టర్ వచ్చినట్లు తాసిల్దార్ మధుసూదన్‌రావు తెలియజేశారు. అల్లూరు, కొప్పోలు, ఆలూరు మధ్యలో సుమారు వెయ్యి ఎకరాలు ఎయిర్ పోర్టుకు స్థలాన్ని కేటాయించబడిందని తెలియజేశారు. ఆ స్థలంలోని వాన్ పిక్ భూములను కూడా పరిశీలించినట్లు ఆయన తెలియజేశారు. ఎయిర్పోర్టు సంబంధించిన స్థలానికి సంబంధించిన స్కెచ్‌ను జేసీకి వివరించడం జరిగిందని అన్నారు. ఆయన వెంట ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, కొత్తపట్నం తాసిల్దార్ మధుసూదన్ రావు ,మండల సర్వేయర్ సుధీర్‌బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు దెందుకూరి సీతారామరాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ పంచాయితీ వ్యవస్థ పరిపుష్టంగా ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధి తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని, పంచాయతీల పరిపాలన పారదర్శకంగా ఉండాలని ఆ విధంగా ఉన్నప్పుడు పంచాయతీ వ్యవస్థ ద్వారా ఎంతో అభివృద్ధి చెంది దేశ అభివృద్ధికి దోహదపడతాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా పంచాయతీలకు నిధులు విడుదల చేయడం వలన వేగవంతంగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి భీమవరపు మధుసూదన్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భాగ్యరాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన పలువురిని పూర్వ విద్యార్థి నాగకృష్ణ ఘనంగా సత్కరించారు. మండల కేంద్రమైన భట్టిప్రోలులోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో 500 మార్కులకు పైన సాధి ంచిన ఎనిమిది మంది విద్యార్థులను శాలువాలతో, పూలమాలతో సత్కరించారు. గీతిక, షబీనా, అలియా,నాజ్మి,అబ్దుల్ రహమాన్,సుధాశ్రీ, సాల్మన్‌రాజు, సాత్విక లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు, చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు తదితర ఉపాధ్యాయులు అభినందించారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడి హేయమైన చర్య: సయ్యద్ సిరాజుద్దీన్.



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని బాపట్ల జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్ తీవ్రంగా ఖండించారు.ఈ దాడిలో నిరపరాధు లు,పర్యాటకులు హతమైయ్యారన్నారు.ఈ సంఘటన గుండెను కలించివేసిందని, బాధితకుటుంబాలకు నాయ్యం చేయాలనీ అదేవిధంగా దోషులను శిక్షించే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలన్నారు.పారదర్శిక విచారణ జరపాలని,దేశ భద్రత మరింత పటిష్టం చేయాలనీ సిరాజుద్దీన్ ఆవేదన వ్యక్తం జేశారు.

## ఉల్లాస్ కన్వర్జెన్స్ సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలోని డ్వాక్రా మహిళా సంఘాలలో ఉన్న చదువురాని మహిళలకు, అంగన్వాడీ ఆయాలు, పాఠశాలల్లో పనిచేసే వంటవారు, వారి సహాయకులు, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కార్మికుల లో చదువురాని వారికి చదవడం రాయడం నేర్పించడంతో పాటు, వారికి ఆర్థిక అక్షరాస్యతను, సాంకేతిక అక్షరాస్యతను అందజేసి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచే ఉద్దేశ్యంతో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో సర్ ద్వారా చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా కమిటీ సభ్యులతో డిఆర్‌ఓ కన్వర్జెన్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. మొదటి విడతలో 15,268 మంది ఈ కార్యక్రమంలో నమోదు కాగా, 2వ విడత ఉల్లాస్ కార్యక్రమంలో 31,228 మంది చదువు రాని వారిని నమోదు చేసుకుని, అక్షరాస్యులను చేయడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది. స్వయం సహాయక బృందాల మహిళలు, ఇతర అభ్యాసకులు , రోజూ తరగతులకు హాజరై, ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్ర్యమంలో జిల్లా కమిటీ సభ్యు లు వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జగన్మోహనరావు, నోడల్ అధికారి మధుసూదన రావు, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, పిడి, ఐసిడిఎస్, డీఈవో, సీఎంఎం, మెప్మా పర్యవేక్షకులు కొణిదల మనోరంజన్, ప్రసాద్, పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలసిన హాబిటాట్ ఫర్ హ్యుమానిటీ ఇండియా బృందం



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లబ్ధిదారులైన ఎస్టీల గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన హాబిటాట్ ఫర్ హ్యుమానిటీ ఇండియా బృందం గురువారం బాపట్ల జిల్లాకు చేరుకుంది. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బృందం మర్యాదపూర్వకంగా కలిసి చర్చించింది. సమాజంలో దారిద్య్రరేక దిగువన ఉన్న ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం గూడు కల్పించడం సంతోషదాయకమని కలెక్టర్ చెప్పారు. ఆర్థిక స్తోమత లేక చాలామంది అర్ధాంతరంగా గృహ నిర్మాణాలను నిలిపివేసిన విషయాలను బృందంతో కలెక్టర్ చర్చించారు. అత్యంత నిరుపేదలకు ప్రభుత్వం సహాయ అందిస్తున్నప్పటికీ డబ్బులు లేక కొందరు అర్ధాంతరంగా నిర్మాణ పనులను నిలిపివేశారని వివరించారు. అలాంటి నిరుపేదలకు మీ వంతు ప్రోత్సాహం అందించాలని కోరారు. అత్యంత నిరుపేదలైన ఎస్టీల గృహ నిర్మాణాలకు మా సంస్థ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని హాబిటాట్ ఫర్ హ్యుమానిటీ ఇండియా డైరెక్టర్ జస్టిన్ జెబాకుమార్ తెలిపారు. బహుళ జాతి కార్పొరేట్ సంస్థల సహకారంతో ఎస్టీలకు సహాయం చేయాలని మా సంస్థ నిర్ణయం తీసుకుందని వివరించారు. ఎస్టీ కాలనీలలో గృహ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. అనంతరం బాపట్ల పట్టణంలోని తూర్పు లేఅవుట్‌ను కలెక్టర్ తో పాటు బృందం సభ్యులు సందర్శించారు. ఆయన వెంట జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వై.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ మౌన దీక్ష చేసిన జనసేన



బాపట్ల, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పిలుపుమేరకు జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తు దాడిలో ప్రాణాలు కోల్పోయిన 28 మంది కుటుంబాలకు సంతాపం వ్యక్తపరుస్తూ బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆదేశానుసారం బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం లో జనసైనికులు %ు% వీర మహిళలు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేసి జనసేన పార్టీ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జి లతో నిరసన వ్యక్తపరుస్తూ మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, వీర మహిళలు ఊస మాధవి,అకిశెట్టి నాగమల్లేశ్వరి, ఊస ప్రసాద్, సత్యనారాయణ మాస్టర్, కొక్కిరాల రాజేంద్ర,గంట నాగమల్లేశ్వరరావు, సాయి మురళి, నామన శ్యామ్,జిడుగు రాజేష్,గజ్జె వెంకటేష్,మురళి, నాగేశ్వరావు,నారాయణ, శివబ్రాహ్మం, వంశీ, రాంబాబు,గండూరి మోహన్,సింగిరిశెట్టి సంజయ్ నాయుడు, జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో 2025 ఇంటర్మీడియెట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిద ండ్రులను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అభినందిస్తూ, సత్కరించారు. గురువారం కళాశాలలో నిర్వహించిన అభినం దన కార్యక్రమంలో రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జి. కీర్తి (963), బైపీసీ విభాగంలో ఎం. హదస్సా (899), సీఈసీ విభాగంలో కె. అనూహ్య (758) మార్కులు సాధించగా, మొదటి సంవత్సరంలో సైన్ విభాగంలో వై. ఉమాదేవి (430), ఆర్ట్స్ విభాగంలో టి. శాంతి (411) మార్కులు పొందిన వారితోపాటు వీరి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం సత్క రించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, సూపరింటెండె ంట్ అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బ ంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులను గుర్తించాలి:ఎం ఆర్ కే మూర్తి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గ్రామంలో పనిచేసే పారిశుధ్య కార్మి కుల సేవలకు ప్రతి ఒక్కరు అభినం దనలు తెలపాలని నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కె మూర్తి అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం కార్మికులకు ఆయన సొంత నిధుల నుండి యూనిఫామ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఉద్యోగి సెలవు తీసుకున్న ఉన్నవారిలో ఎవరో ఒకరు ఆ సెలవు తీసుకున్న ఉద్యోగి విధులు నిర్వహిస్తారని కానీ పారిశుధ్య కార్మికులు సెలవు పెడితే గ్రామాలు మురికి కూపాలుగా మారుతాయని అందుచేత వారు విరామం లేకుండా పనిచేస్తారని ఒకవేళ అతను సెలవు పెట్టాల్సి వస్తే ప్రత్యామ్నాయ కార్మికుడిని పనిలో పెట్టి సెలవు పెడతారని ఆయన అన్నారు. అలాంటి వారిని సత్కరించు కోవడం మన బాధ్యత అన్నారు. అనంతరం కార్మికులకు దృశ్యాలువలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ దేవరకొండ వాణి డి ఎల్ పి ఓ శ్రీనివాసన్, పంచాయతీ కార్యదర్శి విజయబాబు, పంచాయతీ పాలక మండలి సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.



## రాతి ముఖమండప నిర్మాణానికి విరాళం అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన రాతి ముఖ మండప నిర్మాణానికి అద్దంకి పట్టణానికి చెందిన ఊటుకూరు నాగయ్య వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు రామకోటేశ్వరరావు మనవళ్లు నరేంద్ర, కృష్ణ కిషోర్ లు 1,11,116 రూపాయల విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడికి గురువారం అందించారు. ఆలయంలో దాత కుటుంబ సభ్యుల పూజల అనంతరం ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు శేష వస్త్రం, ప్రసాదాలను దాత కుటుంబ సభ్యులకు అందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తకోట గ్రామంలో షేక్ సయ్యద్ అమీర్ కుమార్తె నిఖా కార్యక్రమ ంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ము ఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించి శుభా కాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మం డల పార్టీ అధ్య క్షుడు మార్తాల సుబ్బారెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లి టిడిపి అధ్యక్షునిగా మార్నేని రామకృష్ణ



పామూరు, మేజర్‌న్యూస్: మండ లంలోని అయ్యవారిపల్లి పంచాయితీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షునిగా మార్నేని రామకృష్ణ ఎంపికయ్యారు. టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామ కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో అయ్యవారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షునిగా మార్నేని రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా బోడ రత్తయ్య, కార్యదర్శిగా జడ చిట్టిబాబు ను ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని పువ్వాడి వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, మార్నేని మాలకొండయ్య, మార్నేని మాల్యాద్రి, కందుల పిచ్చిరెడ్డి, బాసు శ్రీనువాసులు రెడ్డి, కందుల మధుసూధన్ రెడ్డి, వేమూరి నవీన్, చీమలదిన్నె రవీంద్రబాబు, చీమలదిన్నె సుబ్బయ్య, గోగడి బ్రహ్మేశ్వర రావు, గోగడి రాంమెహన్, బండారు రాజా, ఎదురూరి గురుసాయి, బాసం మహేష్, బోడా ప్రవీణ్, బోడా కొండయ్య, బోడా రవణయ్య, చెన్నుపల్లి రమణయ్య, జడా ఇస్రాయిల్, రాచపూడి యాకోబు, తదితరులు పాల్గొన్నారు.



## చంద్రన్న పాలనతో అభివృద్ధి పరుగులు

**మొదటి పేజీ తరువాయి** శ్రీరామ్ శేషగిరిరావు మార్టూరులో వాటర్ ప్లాంట్‌కు రూ.2 లక్షలు విరాళం ఏలూరి చేతులమీదుగా అందజేశారు.

**విద్యార్థులకు అభినందనలు**

మార్టూరు శ్రీహర్షిని ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. ఇటీవల విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శాలువాతో సత్కరించి అభినందించారు. యాజమాన్యానికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించాలని యాజమాన్యానికి సూచించారు. 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించిన జొన్నలగడ్డ భాను ప్రత్యూష ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా అభినందించారు. 590 మార్కులు సాధించిన రావుల నీరజ్, 588 మార్కులు సాధించిన కృష్ణ కార్తీక్ ను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. భవిష్యత్తు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.





## రూ.6.89 కోట్లతో అప్‌గ్రేడ్ కస్తూరిబా కళాశాల

**మొదటి పేజీ తరువాయి** నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గడిచిన పది నెలల్లో విద్యావ్యవస్థలో చేపట్టిన సంస్కరణల కారణంగా 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు వచ్చాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులకు దీటుగా కఠోర శ్రమ, అంకితభావంతో అత్యధిక మార్కులతో సర్కారు విద్యావ్యవస్థ బలాన్ని చాటి చెప్పారన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అద్భుతమైన ఫలితాలు సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రభుత్వ సంకల్పంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారుల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందన్నారు. ముండ్లమూరులో రైతులకు తైవాన్ స్ప్రేయర్‌లు, వ్యవసాయ గొర్రులు పంపిణీ చేశారు. మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎఎంసి చైర్మన్ దారం సుబ్బారావు, ఎస్.ఎస్.వై డిఈ రమణయ్య, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు పిడతల నెమలయ్య, కూరపాటి శ్రీను, ఓబుల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, పుల్లల చెరువు చిన్న, వాసు, సుబ్బు, నాగరాజు మాజీ యంపిపి మందలపు వెంకటరావు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### డివిజన్‌లో సమస్యల లేకుండా చూడాలి

### డివిజన్ల కుటుంబ సాధికార సభ్యుల సమీక్షలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర అభివృద్ధి కుటుంబ సాధికార సభ్యులు, ఇన్‌చార్జ్‌లు భాగస్వాములు కావాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో గురువారం 38, 43, 44, 37, 33, 35, 25 డివిజన్లలోని కుటుంబ సాధికార సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రధానంగా డివిజన్లలో సమస్యలను పరిష్కరించే దిశగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, డివిజన్ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, కెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.





# గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### ప్రభుత్వ పథకాల అమలులో సర్పంచుల పాత్ర కీలకం

### జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలో పర్యాటక సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేషనల్ లోకల్ గవర్నమెంట్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం-2025 సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ హాజరై మాట్లాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామీణ అభివృద్ధికి మూల స్తంభంగా నిలుస్తుందన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, స్వయం పాలన ద్వారా అభివృద్ధిని సాధించడమే గ్రామ స్వరాజ్ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా సర్పంచులు నిజమైన మార్గదర్శకులుగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన సర్పంచులను గుర్తించి ఉత్తమ స్థానిక నాయకత్వ సేవ పురస్కారాలు, ప్రశంసా పత్రాలను చైర్మన్ నూకసాని బాలాజీ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా సర్పంచి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు వీరభద్రాచారి, ప్రధాన కార్యదర్శి వసంత, జిల్లా కార్యదర్శి రాజమ్మ, కార్యవర్గ సభ్యులు రమేష్, ఇతర నాయకులు, జిల్లాలోని వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో విచ్చేసిన సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలపై చర్చ జరగడంతో పాటు, పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక సదస్సు కూడా నిర్వహించబడింది. ఈ సందర్భంగా డా. నూకసాని బాలాజీ పంచాయతీరాజ్ చట్టం ద్వారా సాధించిన విజయాలను గుర్తుచేస్తూ, స్థానిక స్వయం పాలనను సమర్థంగా అమలు చేయాల్సిన అవసరాన్ని తెలిపారు. గ్రామాభివృద్ధి లోకల్ నాయకత్వం ద్వారా సాధ్యమవుతుందని, ప్రభుత్వ పథకాల అమలులో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.



## ఉగ్రదాడి అమానుషం: షేక్ రియాజ్, కంది రవిశంకర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ పక్షాన మృతులకు సంఘీభావంగా మౌన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత, జిల్లా నాయకులు కంది రవిశంకర్‌లతో పాటు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, 36వ డివిజన్ అధ్యక్షులు అయినాబత్తిని రాహుల్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 19వ డివిజన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శ్రీను, 16వ డివిజన్ అధ్యక్షులు అల్లూరి శ్రీహరి, ఉపాధ్యక్షులు కర్రీ శ్రీకాంత్, 10వ డివిజన్ అధ్యక్షులు తెళ్ళ హరీష్, 5వ డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, కార్యక్రమల కమిటీ సభ్యులు బొందిల మధు, జనసేన నాయకులు కాసాని వాసు, కోట మనోహర్, మొహమ్మద్ యూనిస్, ఆరిగ శివ, షాలు, శ్రీను, సాయి, వీర మహిళ నక్క ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## ఒంగోలులో ఎలక్ట్రానిక్ అసోసియేషన్ కొవ్వొత్తుల ర్యాలీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఖండిస్తూ ఒంగోలు ఎలక్ట్రానిక్ డెవలప్మెంట్ అసోసియేషన్, ఒంగోలు ఎలక్ట్రానిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ దగ్గర గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎలక్ట్రానిక్ అసోసియేషన్ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బా రావు, కార్యదర్శి కోనంకి చిరంజీవి, జయరాజ్, పివి శేషయ్య, ఎబిసి శ్రీనివాసరావు, తెల్ల మేకల శ్రీనివాసరావు, హుస్సేన్ భాష, అనిల్ కుమార్, కృష్ణారెడ్డి, మల్లికార్జునరావు, తంబి కోటి, సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు దన్నారపు మస్తానావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ పరిశ్రమను ఆదుకోండి

**మొదటి పేజీ తరువాయి** స్లాబు సిస్టం నందు మేము రాయల్టీ చెల్లించిన తరువాత ఆ నెల చివరి వరకు మాత్రమే బ్లాకులు రవాణా చేసుకొనుటకు మాకు గడువు వున్నది. ఒక్కొక్కసారి వాతావరణము వల్ల కానీ లారీలు కొరత వల్ల కానీ నిర్ణయించిన గడువులో మేము బ్లాకులు రవాణా చేసుకోపోవటం వలన రాయల్టీ వృర్ధమగుచున్నది. కావున బ్లాకులు రవాణా చేసుకొను గడువు కనీసం 3 నెలలుగా పొడిగించాలన్నారు. గత 10 సం.ల నుండి గ్రానైట్ పరిశ్రమ బాగా అభివృద్ధి చెంది పరిశ్రమలు బాగా ఏర్పడ్డాయి. నూతన మల్టీ కటర్స్ వచ్చి ఉన్నవి. గతంలో ఒక క్యూబిక్ మీటరుకు 350 చ.అడుగులు ఇచ్చియున్నారు. ఈ కొత్త మల్టీ కటర్ల వలన అది సుమారుగా 450 చ.అడుగులకి పెరిగినది. కావున మేము రవాణా చేసుకునే ముడిరాళ్ళకు ఈ అదనపు చ.అడుగులకు పరిమితులతో సంబంధం లేకుండా ఎయంఆర్ ద్వారా గానీ, లేక ఇతర విధానం ద్వారా గానీ రవాణా చేసుకొనేందుకు అనుమతులు ఇప్పించాలన్నారు. శ్లాబు సిస్టం నందు మేము క్వారీ నుంచి వినియోగించుకునే రాయి కొలతలు నిబంధనలు లేకుండా అన్ని సైజుల రాళ్ళకు పర్మిట్లకు అనుమతించాలన్నారు. నిర్దేశించిన పర్మిట్లు వినియోగించుకున్న తరువాత మాకు అవసరమైన పర్మిట్లు శ్లాబు సిస్టం ధర ప్రకారంగా అదనంగా ఇప్పించినట్లయితే తద్వారా ప్రభుత్వానికి ఆదనపు ఆదాయం లభించగలదు. పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మహిళా సాధికారతే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ పైన ఉన్నటువంటి సచివాలయ భవనంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కుట్టు మిషన్ల శిక్షణా కేంద్రాన్ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని, పేదింటి మహిళలు ఆర్థికంగా స్థిరపడాలనే ఉద్దేశంతో వారికి కుట్టు మిషన్ల శిక్షణా



కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గురువారం గిద్దలూరు నియోజకవర్గంలో ప్రారంభించటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తామని దీపం పథకం ద్వారా ఇప్పటికే ఉచిత సిలిండర్లు అందచేస్తున్నామని, జూన్ నాటికీ ప్రతీ ఒక్కరికి తల్లికి వందనం ద్వారా ప్రతీ తల్లికి నగదును వారి అకౌంట్లలో జమ చేస్తామని, గత పాలకుల లాగా మాటల ప్రభుత్వం కాదని, చెప్పిన ప్రతీ పథకాన్ని అమలు చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు, తాహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, మండల, పట్టణ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## దూబగుంటలో ట్రిబుల్ ఐటీ నిర్మాణంకు భూములు పరిశీలన

పామూరు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్మించనున్న అబ్దుల్ కలాం ట్రిబుల్ ఐటీ నిర్మాణం కొరకు మండలంలోని దూబగుంట వద్ద ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ట్రిబుల్ ఐటీ విద్యా సంస్థ డైరెక్టర్ భాస్కర్ పటేల్ తో కలిసి భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బివి రమణారావు, ఎంపీడీవో యల్.బ్రహ్మయ్య, వీఆర్వో వెంకటస్వామి, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, దూబగుంట గ్రామ టిడిపి అధ్యక్షుడు దయిండే శివ శంకర్, అడ్డుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మండల పూజలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ చేసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం మండల పూజాకార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో వేదపండితులు దేవస్థానం నిర్వాహకులు పిడుగు బాబురావు విజయ దంపతుల అధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి తదుపరి స్వామి వారిని పట్టువస్త్రాలు పూలమాలలతో విశేషాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం హెూమమండపం నందు ఉభయదాతలు కంకణదారులు వివిధ హెూమ పూజలు నిర్వహించి తదుపరి పూర్ణాహుతి కార్యక్రమం, మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పిడుగు బాబురావు విజయ దంపతులు, ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.

## మండల ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షునిగా గొట్టిపాటి వెంకటేశ్వర్లు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల ఫీల్డ అసిస్టెంట్ యూనియన్ అధ్యక్షులుగా ఆవులమంద గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గొట్టిపాటి వెంకటేశ్వర్లును గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గొట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్‌లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి తాను ఎప్పుడూ ముందు ఉంటానని నన్ను అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు అని అందరికి అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ఉపాధ్యక్షుడు కాట్రాజ్ గోపి (నమశ్శివాయ పురం), కార్యదర్శి నారి బోయిన నరసింహారావు (పెద్దవరం), కోశాధికారి ఎర్రగుంట్ల మంగిత (దేకనకొండ) ఎన్నుకోవడం జరిగింది.

# కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి అమానుషం




చీరాల, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి హతమార్చిన ఘటనకు ఖండిస్తూ హతమైన పర్యటకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గురువారం స్థానిక గడియారం సెంటర్లో కొవ్వొత్తులతో చేపడుదతుందన్నారు. ముందుగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య టిడిపి కూటమి నాయకులతో కలసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ సమగ్రత శాంతి పద్ధతులకు విగాథం కలిగించే చర్యలను ప్రజాస్వామ్యతంగా ఎదురుకోవాలి అన్నారు. పర్యటకులపై తుపాకులతో విరుచుకుపడిన ఉగ్రవాదులు అత్యంత పాశవికంగా ప్రవర్తించిన తీరు అత్యంత బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు మరలా పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పూర్తి చర్యలు చేపడుదతుందన్నారు. ముందుగా మృతులకు కొద్దిసేపు మౌనం పాటించి నివాళులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను, కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి,మించాల సాంబశివరావు, మల్లెల లలిత, హాలో, కౌన్సిలర్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం రాత్రి నిజామాబాద్ పట్టణం కమ్మసంఘం పంక్షన్ హాలునందు జరిగిన మండలంలోని శీలంవారిపల్లె గ్రామానికి చెందిన కె.వి.నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు కుటుంబసభ్యులు వాకాఆదినారాయణ వాకా లక్ష్మీనారాయణ కుమార్తె కావ్య, కళ్యాణ్ వివాహం సందర్భంగా కదిరిబాబురావు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రెటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారధి, కోశాధికారి కదిరి బాలకృష్ణ కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బ్రదర్స్ కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు ఉన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరులో గురువారం 11 లక్షల 50 వేల రూపాయల విలువైన ట్రాక్టర్ గొర్రు సెట్టు, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చేతులు మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ10 నెలల కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు మిర్చి రైతులను ఆదుకునేందుకు కేంద్రంతో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చం నాయుడు, మాట్లాడడం జరుగుతుందని ఆమె వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేశారని ఈ పది నెలల కాలంలో రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ఆగ్రోస్ ద్వారా రైతులకు ట్రాక్టర్లు పంపిణీ వ్యవసాయ పనిముట్ల పంపిణీ ఇలా రైతుల కోసం అనేక సబ్సిడీపై యంత్ర పరికరాలు అందిస్తూ సాంకేతిక వ్యవసాయానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. డ్రోన్లు ద్వారా పురుగుమందులు పిచికారి చేయడం ఇలా సాంకేతికతను రైతులకు అందించి వ్యవసాయాన్ని లాభాల బాటలో తీసుకు వెళ్లే లక్ష్యంతో మన ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. త్వరలో మన వ్యవసాయ మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజ్ కూడా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆమె ప్రకటించారు. రైతు ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని డాక్టర్ లక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖా అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండలంలోని వివిద హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్స్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## పేద, నిరుపేద కుటుంబాల అభివృద్ధికే పి4 సర్వే



అద్దంకి , మేజర్‌న్యూస్: పేద, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కొరకు పి4 సర్వే నిర్వహిస్తున్నట్లు ఏపిఎం కోటేశ్వరరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం నందు మండల సమాఖ్య సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి 42 గ్రామ సంఘంలకు గాను 31 గ్రామ సంఘాల అధ్యక్షులు హాజరైనారు. ఈ సమావేశంలో పి4 విధానంలో పేద, నిరుపేద కుటుంబాలను ఎలా అభివృద్ధి పరచాలి, బంగారు కుటుంబాలు, మార్గ దర్శులు అంటే ఎవరు అనే విషయలను సభ్యులకు వివరించారు. ప్రతి 5 బంగారు కుటుంబాలకు 1 మార్గదర్శిని మ్యాప్ చేసి ఆ 5 కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు. అందించి ఆ బంగారు కుటుంబాలను పేదరికం నుండి బయటకు తెచ్చేవిధంగా చేయాలని ఈ బాధ్యతలను మార్గ దర్శులు తీసుకునేలా చూడాలని సమావేశంలో తెలియజేసారు.

**నూతన పాలకవర్గం ఎన్నిక...**

ఈ సమావేశంలో నూతన పాలకవర్గం ను ఎన్నుకోవడం జరిగింది. మండల సమాఖ్య ఆఫీసు బేరర్స్ అధ్యక్షురాలు షేక్ కరిమూన్, ఉపాధ్యక్షురాలు పచ్చవ భారతి, కార్యదర్శి రాపూరి దేవి, సహాయ కార్యదర్శి కొప్పు ల మాలతి, కోశాధికారి వెంగళ శెట్టి అంజమ్మ లను ఎన్నుకుంటూ సమావేశంలో అందరి ఆమోదంతో తీర్మానం చేయడం అయినదని ఏపిఎం కోటేశ్వరరావు తెలిపారు.

# క్విస్‌లో పోషణ పక్వాడ వారోత్సవాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పోషక్ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు. వారం రోజులపాటు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు విద్యార్థులకు పోషకాహారంపై సెమినార్ నిర్వహించారు. ఆ తర్వాత వారి ఎత్తు, పొడుగు తదితర అంశాలు పరిశీలించి ఎలాంటి ఆహారం తీసుకోవాలి అని న్యూట్రిషనిస్ట్ ద్వారా తెలియజేశారు. మూడో రోజు క్విస్ తదితర పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో పోషక్ పక్వాడ్ యాప్‌ని డౌన్ లోడ్ చేయించి, దాని ద్వారా ఎలాంటి ఆహారం తీసుకోవచ్చో తెలుసుకోవచ్చని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తెలియజేశారు. అనంతరం వెంగముక్కపాలెంలోని ప్రజలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఏ ఆహారం తింటే ఆరోగ్యంగా ఉంటారు తదితర అంశాల్లో విద్యార్థులు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, శిరీష, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర




కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసి డిపోలో మూడు నూతన బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసి బస్సులలో ప్రయాణం సురక్షితమని తెలిపారు. ఆర్టీసి బస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ట్రిపుల్ ఐటీ స్థల పరిశీలిన**

మండలంలోని బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటీకి కేటాయించిన స్థలాన్ని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ భాస్కర్ పటేల్, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం పరిశీలించారు. అలాగే పామూరు మండలం దూబగుంట వద్ద గతంలో ట్రిపుల్ ఐటీ నిర్మాణం కోసం సీఎం చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసిన భూమిని పరిశీలించారు. నీటి వసతి, రవాణా సౌకర్యం పై అరా తీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఆర్టీసి డియం సయనా బేగం ,టీడీపి నాయకులు యారవ శ్రీనివాసులు, తమ్మానేని శ్రీనివాసులురెడ్డి, జనసేన నాయకులు వరికూటి నాగరాజు తదితరులు ఉన్నారు.

# బాలు గానం ప్రజల హృదయాల్లో పదిలం

**ఎస్పీ బాలు విగ్రహ ఆవిష్కరణ సభలో ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్**




చీమకుర్తి, మేజర్‌న్యూస్: గానగంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రమణ్యం గానం చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటుందని ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ పేర్కొన్నారు. స్థానిక చీమకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవా ఫౌండేషన్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. శ్రీ అభయ కళారాధన సాంస్కృత సాహిత్య సేవ సంస్థ మరియు శ్రీ అభయ సేవ ఫౌండేషన్ 30వ వార్షికోత్సవ సందర్భంగా, ఐదువేల కళా సేవా కార్యక్రమాలు పురస్కరించుకొని దాతల సహకారంతో ఎస్పీ బాలు విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష ఎస్పీ బాలు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాధవపెద్ది సురేష్ మాట్లాడుతూ సినిమా పాటలకు పర్యాయపదం బాలు అన్నారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం తన గాత్రంతో ప్రేక్షకులకు అమృతాన్ని పంచారన్నారు. డాక్టర్ మద్దాళి మాధవరావు, అంజనిదేవి దంపతులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపి సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ ను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాలి మాధవరావు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సినిమా డైరెక్టర్ ఎన్ హరిబాబు, చీమకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, మన్నం ప్రసాదు, గొట్టిపాటి రాఘవరావు, సూరంపల్లి హనుమంతరావు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం,కందిమల్ల గంగాధర్, అవనిగడ్డ శేషయ్య వేల్పుల శ్రీనివాసరావు, ఈర్ల నారాయణ, సుదర్శన్ గ్రానైట్స్ అధినేత నూనె వెంకట సుబ్రహ్మణ్యం, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరి నారాయణ, మాధవి హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.రాహుల్, నాన్న ఆశ్రమ నిర్వాహకులు షేక్ ఖాదర్‌బాషా, మంద పాటి శ్రీనివాసరావు, గోనుగుంట సుబ్బారావు, గూడా సుబ్రహ్మణ్య శాస్త్రి, శేష శ్రీధర్ శర్మ ,పుత్తూరు ఆంజనేయులు పులిపాటి సాంబశివరావు, పేరం శ్రీనివాస్‌రావు, సీతాపతి, ఆకుల శ్రీనివాసరావు, అన్నమయ్య, మురళి గాదంశెట్టి కృష్ణ , ఆర్టీసీ బ్రహ్మం,జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


## ఉత్తమ స్థానిక నాయకత్వ సేవా పురస్కారం




బల్లికురవ, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో ప్రజలకు అత్యంత చేరువగా ఉండే పంచాయితీరాజ్ బల్లికురవ పంచాయతీ సర్పంచ్ పందిరి అంజిబాబు ఉత్తమ స్థానిక నాయకత్వ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు గురువారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో నూకసాని బాలాజీ, ఒంగోలు మేయర్, ఉమ్మడి ప్రకాశం జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ చేతులమీదుగా జిల్లా స్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారం సర్పంచ్ పందిరి అంజిబాబు అందుకున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజాభిమానంతో తమ పదవీ కాలంలో ప్రజారంజక పాలన సాగిస్తానన్నారు. అంజిబాబును పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు అభినందించారు.

## నగర పంచాయతీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేఎల్‌ఎన్ నారాయణరెడ్డిని గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో టిడిపి తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, టిడిపి జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు ఉలవ గోపి, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ప్రముఖ విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ తాడికొండ వెంకట్రావు, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. నగర పంచాయతీ అభివృద్ధికి గట్టి కృషి చేయాలని వారు కోరారు.






## పది ఫలితాల్లో భార్గవికి 595 మార్కులు

**అభినందించిన జిల్లా కలెక్టర్ అన్సారియా**

టంగుటూరు, మేజర్‌న్యూస్: నిన్న ప్రకటించిన 10వ తరగతి 2025 ఫలితాలల్లో ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర 2వ ర్యాంకు, ప్రకాశం జిల్లా మొదటి స్ధానం సాధించిన ఆలకూరపాడు హైస్కూల్ (టంగుటూరు మండలం) విద్యార్ధిని పుట్టా వెంకట భార్గవి (595 మార్కులు)ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రత్యేకంగా అభినందించారు. జీవితంలో కష్టపడి చదివి గొప్ప స్ధాయికి రావాలని ఆకాంక్షించారు. తాను కూడా మీలాగే కలెక్టర్‌ని అవుతానానని భార్గవి కలెక్టర్‌తో తన కోరికను తెలియజేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్ధాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చేలా కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు వాకా వెంకటేశ్వరులు, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్, ఒంగోలు ఉప విద్యాశాఖాధికారి చంద్రమౌళీశ్వర్ రావు, టంగుటూరు మండల విద్యాశాఖాధికారి 2 తన్నీరు బాలాజీ, ఉపాధ్యాయులు దామచర్ల శ్రీధర్ బాబు, ముప్పరాజు సురేష్, పల్లిపాటి వెంకట్రావు పాల్గొన్నారు.

## బిజెపి మైనారిటీ రాష్ట్ర నేత బాజీని కలిసిన ఇండ్ల వెంకటసత్యం




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర బిజెపి మైనారిటీమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బాజీని మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్యతో మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం ఒంగోలు ఇటీవల కేంద్రప్రభుత్వం వక్ఫ్ బిల్లు చట్టంపై శ్రేణులకు అవగాహన కల్పించడానికి బిజెపి శ్రేణులకు నిర్వహించిన సమావేశం సందర్భంగా బిజెపి రాష్ట్రనేతలను కలిశారు. ఈ సందర్భంగా వక్ఫ్ బిల్లుపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని వక్ఫ్ బిల్లు వలన ఉపయోగాలు ప్రజలకు వివరించాలని సూచించినట్లు వెంకటసత్యం తెలిపారు.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు మండల పరిషత్ కార్యాలయం, ఆయా గ్రామ పంచాయతీలలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, ఈవోఆర్‌డి బ్రహ్మయ్యల ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దినోత్సవాన్ని స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా పనిచేసిన జాతిపిత గాంధీ మహాత్ముడు అన్ని వర్గాలకు అన్ని శాఖలకు న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీరాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను పంచాయతీరాజ్ చట్టం ఉద్దేశాలను లక్ష్యాలను సభ దృష్టికి తీసుకువచ్చి గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తాటిచెర్ల ఎంపిటిసి కామూరి శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ఉపాధి హామీ పనులు పారదర్శకంగా ఉండాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని హుస్సేన్ పురం, పద్మాపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాస్ నాయక్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పంచాయతీలో నిర్మిస్తున్న నీటి తొట్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఎండలు సమీపిస్తున్న తరుణంలో మూగజీవాలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ నీటి తొట్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## టిడిపికి గ్రామ కమిటీలే పునాది: పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి గ్రామ కమిటీలే పునాది అని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో గురువారం గ్రామ కమిటీ ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవ్యాంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు ప్రభుత్వ పథకాలు అభివృద్ధి గురించి గ్రామస్థాయిలో వివరించే గ్రామ కమిటీలను చైతన్యవంతులైన నాయకులను ఎంపిక చేయాలన్నారు. అయ్యవారిపల్లి పంచాయతీ అధ్యక్షుడిగా మార్నేని రామకృష్ణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, మార్నేని రామకృష్ణ, బోడ రత్తయ్య, జడా చిట్టిబాబు, మార్నేని మాలకొండయ్య, మార్నేని మాల్యాద్రి, కందుల పిచ్చిరెడ్డి, బాసు శ్రీనువాసులు రెడ్డి, కందుల మధుసూధన్ రెడ్డి, వేమూరి నవీన్, చీమలదిన్నె రవీంద్రబాబు, చీమలదిన్నె సుబ్బయ్య, గోగడి బ్రహ్మే శ్వరరావు, గోగడి రాంమెహన్, బండారు రాజా, ఎదురూరి గురుసాయి, బాసం మహేష్, బోడా ప్రవీణ్, బోడా కొండయ్య, బోడా రవణయ్య, చెన్ను పల్లి రమణయ్య, జడా ఇశ్రాయేలు, రాచపూడి యాకోబు, తదితరులు పాల్గొన్నారు.


## ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య

**- మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె**



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిచేయడం అత్యంత హేయమైన చర్యని ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్ మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి గురువారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ ఘటన పై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కశ్మీర్‌లో పర్యాటక ప్రాంతమైన పెహల్గాంలో సందర్శనకు వచ్చిన అమాయక పౌరులపై ఉగ్రమూకలు దుశ్చర్యకు పాల్పడటం పిరికిపంద చర్య అని ఆయన మండిపడ్డారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఉగ్రదాడి నిందుతులకు కఠిన శిక్ష విధించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్ మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి కోరారు.

## సర్పంచ్‌కి ఉత్తమ స్థానిక నాయకత్వ సేవా పురస్కారం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మం డలం లోని బెల్లం కొండవారి పాలెం గ్రామ సర్పంచ్ పోశం సుమలతకి ఉత్తమ స్థానిక నాయకత్వ సేవా పురస్కారాన్ని గురువారం ఒంగోలులో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పర్యాటక శాఖ ఛైర్మన్ నూకసాని బాలాజీ అందజేశారు. ఈ సందర్భంగాగ్రామ సర్పంచ్‌ని పలువురు అభినందించారు.

# రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమం తోపాటు రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కనకపట్నంలో 15 లక్షల రూపాయలు, అలాగే 8వ వార్డులో 16 లక్షలు, 7వ వార్డు కొత్తూరులో 4లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ కాల్వల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సంధ ర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే గ్రామాలు, పట్టణాల్లో సిమెంట్ రహదారులు, సైడు కాలువల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించి అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమీషనర్ డానియెల్ జోసఫ్, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివా సులు రెడ్డి, కౌన్సిలర్లు తమ్మనేని సుజాత, జాస్మిన్ టీడీపి నాయకులు యారవ శ్రీనివాసులు, అచ్చాల రవి, రోషన్ సంధా ని, షేక్ అహ్మద్, సిహెచ్ తిరుపాలు, బుల్లా బాల బాబు, రిజ్వాన్, కరణం అరుణ, వాజిదా, తులసి పాల్గొన్నారు.

## ఆర్మీ ముసుగులో దాడులు హేయమైన చర్య



మార్కాపురం, మేజర్‌న్యూస్: భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతి రూపంగా ఉన్న భారత్‌ను విచ్ఛిన్నం చేసేందుకే ఉగ్రవాదులు కశ్మీర్‌లో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారని, ఇది హేయమైన, పిరికిపందల చర్యని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండకు 28 మంది హిందువులు బలయ్యారని, ఇది చూసిన తరువాత ప్రతి ఒక్కరి గుండె బరువెక్కిందని ఆయన గద్గద స్వరంతో అన్నారు. ఈ దాడికి ప్రతిగా ఇండియన్ ఆర్మీ అంతకంతకూ బదులు తీర్చుకుంటుందన్నారు. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనంతరం అంతా ప్రశాంతంగా ఉందని, కాశ్మీర్‌ను అభివృద్ధి చేసేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో కృషి చేస్తోందన్నారు. ఇటువంటి తరుణంలో ఉగ్రవాదులు చొరబడి దాడులకు పాల్పడటం సభ్య సమాజం తలదించుకునే చర్యని అన్నారు.. దొడ్డిదారిన వచ్చిన ఉగ్రవాదులు భద్రతా దళాల ముసుగులో కాల్పులు జరిపి దొంగదెబ్బ తీశారని, వారు ఎదురుగా నిలబడి ఇండియన్ ఆర్మీని ఎదుర్కొనే దమ్ము లేదన్నారు. ఇది పిరికిపందల చర్య అని ఆయన అభివర్ణించారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదులు కుట్రలు చేసి దేశ సమైక్యతను, సమగ్రతను దెబ్బతీయలే రన్నారు. ఈసారి కూడా అటువంటి దాడులు చేసి ఉగ్రవాదులను అంతమొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి హెచ్చరించారు.

## గోశాలకు 12 బస్తాల తవుడు వితరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో విశ్వ భారతి రోడ్డులోని హరి హర గోశాలకు 12 బస్తాల తవుడు వితరణ కార్యక్రమం గురువారం జరిగింది. దామా జగదీష్ (కుమార్తె ధాత్రిశ్రీ పుట్టినరోజు సందర్భంగా) 8 తవుడు బస్తాలు, మరియు చెన్నుపల్లి అంజయ్య 2 బస్తాలు, చెన్నుపల్లి సుబ్బారావు 2 బస్తాలు మొత్తం 12 తవుడు బస్తాలను అందించినట్లు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య తెలిపారు. తొలుత కేక్ కట్ చేసి ధాత్రిశ్రీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివాకరదత్తు మాట్లాడుతూ ధరిత్రి మీద జీవించే జనులకు గోమాతలు అన్ని విధాలుగా ఉపయోగ పడుతున్నాయని, అటువంటి గోసం పదను కాపాడు కోవలసిన బాధ్యత మనందరి మీదా ఉన్నదని పేర్కొన్నారు. రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ అనవసర ఆర్భాటలు లేకుండా పుట్టినరోజు వేడుకలు ఈ విధంగా గోశాలలో జరుపుకోవడం నలుగురికి ఆదర్శ మని, జగదీష్ ని అభినందించి శాలువా, జ్ఞాపి కతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ దేవ పాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, ఊటుకూరు రామకోటేశ్వరరావు, అలహరి హరి ప్రసాద్, గాడేపల్లి దివాకర్ దత్తు, అన్నంగి సుబ్బారావు, అనిల్ కుమార సూరి, ఆంజనేయుల, గోశాల సుబ్బారావు పాల్గొన్నారు.

## ఎస్టిపి ప్లాంటును త్వరితగతిన నిర్మించాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ మున్సిపాలిటీకి మంజూరైన ఎస్టీపి ప్లాంటును త్వరితగతిన నిర్మించాలని వైఎస్ఆర్సిపి రైతు విభాగం చీరాల మండల అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాలలోని పలువురు రైతులతో కలిసి మున్సిపాలిటీ డిఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న వ్యర్థములన్నీ విజయనగర కాలనీ వద్ద ఈపురుపాలెం స్టేట్ కట్‌లో కలిసి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వచ్చు నీరు వలన వ్యవసాయ భూములు కలుషితంగా మారుతున్నాయన్నారు. ఎస్‌టిపి ప్లాంట్ నిర్మాణం చేయడం ద్వారా మురుగనిరంతా శుద్ధిగా మారుతుందని చెప్పారు. టెండర్లు పిలుచుకోవడం ఆలస్యం ఎందుకు అవుతుందో అర్థం కావటం లేదని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతుల డిఈని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల సాంబశివరావు, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొదలకొండపల్లె గ్రామంలో గొంటు ఆదినారాయణ రెడ్డి కుమారుడు హరీష్ కుమార్ రెడ్డి, సుజాతలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ గోడి ఓబులరెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన అన్నా



మర్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మున్సిపాలిటీ లోని డ్రైవర్స్ కాలనీ నందు సయ్యద్ షేరావలి తన కూతురు షాదీ ముబారక్‌కు గిద్దలూరు మాజీ శాసన సభ్యులు మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఛైర్మన్ చిల్లంచర్ల బాలమురళీకృష్ణ, మున్సిపాలిటీ కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, మాజీ ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, సర్పంచ్ నాద గురుబ్రహ్మం, కాంట్రాక్టర్ కుందూరు శ్రీనివాస్ రెడ్డి, షేక్ నాగూర్, చెన్నయ్య పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ వైద్యసిబ్బంది పలువురికి బీపీ, షుగర్ వివిధ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా పోషకవంతమైన పదార్థాలు ఆకుకూరలు, కోడిగుడ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యన్ యస్ యస్ కార్యక్రమం ఇంచార్జి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీవిద్య,వైద్యసిబ్బంది నిఖితరాణి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళల ప్రయోజనాల కోసమే వక్స్ సవరణ బిల్లు



## రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు బాజీ

పొదిలి, మేజర్ న్యూస్: పేద బడుగు బలహీన వర్గ ముస్లిం మహిళల ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్స్ సవరణ బిల్లు తీసుకొని వచ్చిందని రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ స్పష్టం చేశారు. గురువారం స్థానిక సాయి కళ్యాణమండపం లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వక్స్ చట్ట సవరణపై జిల్లా జిల్లాస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బాజీ మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న వక్స్ బోర్డు చట్టంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆధిపత్యం కలిగిన కొన్ని సంఘాలు ఇష్టం వచ్చినట్లు వక్స్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం, అక్రమ కబ్జాలు చేయడం వల్ల బలహీనులైన పేద ముస్లిం సోదరులకు, పేద ముస్లిం మహిళలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. కొన్ని ముస్లిం సంఘాలు ఆదాయాన్ని గండి కొట్టి తమ సొంతానికి వాడుకుంటూ డబ్బులు పోగేసుకుంటూ దుర్వినియోగం చేస్తున్నాయని విమర్శించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మిలు మాట్లాడుతూ పారదర్శకత మరియు జవాబు జవాబుదారీతనం మెరుగుపరుస్తూ క్రొత్త నిబంధనలతో నూతనంగా 2025 వక్స్ సవరణ చట్టాన్ని ప్రధాని నరేంద్ర మోడీ తీసుకువచ్చారన్నారు. అందుకు మైనార్టీ సోదరులందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. కొందరు ముస్లింలు తమ ఆస్తులను పేద మహిళలను, వితంతు మహిళలను ఆదుకునే విధంగా తమ ఆస్తులను అల్లాకు రాసి ఇచ్చేదే వక్స్ చట్టం పెట్టమన్నారు. ఒకసారి అల్లాకు రాశాక అది మళ్లీ మార్చడానికి వీలు ఉండదని పేర్కొన్నారు. వక్స్ అనుభవించే హక్కు, అమ్మే హక్కు, అన్యాక్రాంతం చేసే హక్కు ముతావలీకి లేదని తెలియజేశారు. ఈ వక్ఫు బోర్డులో బీసీ జాబితాలో ఉన్న ముస్లింలకు, పేద ముస్లిం మహిళలకు, ముస్లిం వితంతు మహిళలకు వక్ఫు బోర్డు కౌన్సిల్‌లో ప్రాతినిధ్యం లేకపోవడమే కాకుండా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ బాషా, పట్టణ బిజెపి అధ్యక్షుడు యుద్ధం మహేష్, సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, షేక్ రఫీ , ఎస్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు





యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వై కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో ఆంజనేయులు మాట్లాడుతూ ఆటలు పాటలతో మీ పిల్లల ప్రతిభను మీరే గమనించవచ్చని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు మానసిక పెరుగుదల, శారీరక ఎదుగుదల కోసం వార్షికోత్సవం, జాతీయ పండుగలు, క్రీడా కార్యక్రమాలు కూడాబ్ జరుపుతుంటామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలలో ఇలా ఆటలు పాటలకు చోటు వుంటుందో లేదో మీరే గమనించాలని తల్లిదండ్రులను కోరారు. చిన్నారులు చక్కని వేషధారణలు, చక్కని సందేశాత్మక సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారని, చక్కని ప్రతిభ కనబరిచే విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్న ఉత్సాహ వంతులైన ఉపాధ్యాయులు ఉండటం మీ అదృష్టమన్నారు. అంతరించిపోతున్న భజన, కోలాటం లాంటి కళా సంస్కృతినీ చిన్నారులకు తెలిసేలా చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఆనంతరం ఆ పాఠశాలలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. అలాగే యర్రగొండపాలెం బీసీ, ఎంపియుపిఎస్ పాఠశాలల్లో కూడా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.రమాదేవి, లాలాజ్యోతీ, జె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బాబుల్‌నాయక్, నాగేశ్వరరావు నాయక్, ఆత్మానంద ప్రభాకరరావు, చాంద్ బాషా, రత్తయ్య, మాటా సుబ్బరావు, మహేశ్వరి, సిఆర్ యంటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధితో గ్రామాల్లో శాశ్వత అభివృద్ధి

### – వై.పాలెం ఎంపీడీఓ శ్రీనివాసరావు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పధకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని యర్రగొండపాలెం ఎంపిడివో బండారు శ్రీనివాసులు తెలిపారు. కూలీల వలసలు తగ్గేలా ఈ పనులను కేంద్ర ప్రభుత్వం ఈ పధకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మండలాన్ని కరువు రహిత మండలంగా ఉండేలా అడిగిన ప్రతీ ఒక్కరికి పనులు చూపాల్సిన బాధ్యత ఉందన్నారు. శ్రమశక్తి సంఘాల్లో నిరక్ష్యరాస్యులను గుర్తించి వారికి చదువు చెప్పిస్తున్నామని అన్నారు. ఇటీవల పశు పోషకులు మినీ గోకులాలు నిర్మించుకున్నారని, ఇవి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. శాశ్వత పనులను చేస్తున్నామని అన్నారు.

## పింఛన్ కోసం దరఖాస్తు

బల్లికురవ, మేజర్‌న్యూస్: 1.12.2023 నుంచి 31.10.2024లో పింఛన్ తీసుకుంటూ భర్త చనిపోతే భార్యకు ఇచ్చే స్పౌజ్ పెన్షన్ ఆప్షన్ ఓపెన్ అయ్యిందని బల్లికురవ ఎంపిడిఓ కుసుమకుమారి తెలిపారు. పింఛన్ తీసుకుంటూ చనిపోయిన వారి డెత్ సర్టిఫికెట్, భార్య ఆధార్ కార్డు జిరాక్స్‌తో గ్రామ వార్డు సచివాలయాల్లో వెల్ఫేర్ అధికారుల్ని సంప్రదించాలి. దరఖాస్తులు ఎంపిడిఓ, ఎంసి వారి స్థాయిలో ఆమోదం పొందితే వచ్చేనెల నుంచి నెలకు రూ.4వేల చొప్పున పింఛన్ ఇస్తారు. ఒకవేళ ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఉపాధిహామీ పనులను ఏపీడి తనిఖీ



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మార్కాపురం క్లస్టర్ ఏపీడి నిర్మలాదేవి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేస్తే రోజువారి వేతనం మూడు వందల ఏడు రూపాయలు వస్తాయని తెలిపారు. అలాగే ఉపాధి హామీ శ్రామికులందరు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని కోరారు. దరఖా స్తులను సంబంధిత పత్రాలతో జత పరిచి రెండు రోజుల్లోపు పూర్తి చేసి ఫీల్డ్ అసిస్టెంట్‌కి అందజేయాలని తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉండటం తో ఉదయం ఐదు గంటలకే వచ్చి పనులు చేసుకోవాలని తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఫీల్డ్‌అసిస్టెంట్‌ని ఆదేశించారు. అలాగే మండలంలోని నీటి తొట్లిలను కూడా లబ్ధిదారుల త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. బకాయి ఉన్న వేతనాలన్నీ నిన్నటి నుండి జమ అవుతున్నాయని అందరు పనికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దయ్యాల బాలకాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకల్లో మండల అదికారులు ఎంపిడిఓ, ఇఓఆర్డీ, మండల ఎంపిపి పాల్గొనారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ఎక్కడ లేని విధముగా మన పంచాయతీ రాజ్ వ్యవస్త ఉండటం గర్వ కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పది పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ఆకాష్‌ను అభినందించిన గునుపూడి

పొదిలి, మేజర్‌న్యూస్: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మాంటిస్సోరి పాఠశాల విద్యార్థి సామి వెంకటరాజా తనయుడు స్వామి ఆకాష్ 600 మార్కులకు 568 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా దర్శి రోడ్డులోని గునుపూడి భాస్కర్ నివాసంలో పది పరీక్షల్లో నాలుగో ర్యాంక్ సాధించిన విద్యార్థి స్వామి ఆకాష్ కు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఆయన సతీమణి మాజీ ఎంపిటిసి గునుపూడి మాధవిలు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కారం శెట్టి కిషోర్, ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్తి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేఎల్‌ఎన్ నారాయణరెడ్డి నగర పంచాయతీ పారిశుద్ధంపై ప్రత్యేకదృష్టి సారించారు. గురు వారం ఉదయం పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పరిశుద్ధ కార్యక్రమాలను ఆయన పర్యవేక్షిం చారు. సిబ్బంది పారిశుద్ధ్య విషయం లో ఎక్కడ రాజీ పడకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకొని, స్వచ్ఛ పొదిలికి సహకరించాలని కోరారు. అలాగే వ్యర్థాలను వేసేందుకు డస్ట్ బిన్‌లను బిజీగా ఉపయోగించాలని సూచించారు. ఆయన వెంట నగర పంచాయతీ ఆర్ఐ ఆకాష్, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా నాయకత్వ అవార్డు అందుకున్న ఆవుల



పొదిలి, మేజర్‌న్యూస్: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలు జరిగిన ఓ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూక సాని బాలాజీ చేతుల మీదుగా ఓబులక్కపల్లి సర్పంచ్ ఆవుల వెంకటసుబ్బారెడ్డి ఉత్తమ స్థానిక సేవా నాయకత్వ అవార్డు అందుకున్నారు. ఉత్తమ స్థానిక సేవ నాయకత్వ అవార్డు అందుకున్న సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డిని నాయకులు, మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.

## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎంవి రమణ కిషోర్, ఖాదరవలి ఎన్నిక





పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎంవి రమణ కిషోర్, షేక్ ఖాదర్ వలీలను సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా మాతంగి రాంబాబు, గాలి ముట్టి పెద్దయ్య, మహిళా ప్రతినిధిగా పి. జ్ఞాన కుమారి, సహాయ కార్యదర్శిగా ఉప్పు శ్రీహర్ష చక్రవర్తి, కోశాధికారిగా షేక్ జిలాని, లైబ్రరీన్‌గా గాదె సుజాత, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీగా ముల్లా నాయబ్ రసూల్, నూతన బార్ మెంబర్ గా డివి మహేష్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ ఎన్నిక సమయంలో బార్ సీనియర్ సభ్యులు శ్రీపతి శ్రీనివాసరావు ఉడుముల లక్ష్మీరెడ్డి బి సురేష్‌కుమార్ గుద్దేటి సుబ్బారావు పాల్గొనడం జరిగింది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## విద్యుత్ సమస్యను పరిష్కరించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులోని చింతాల పాలెం గ్రామానికి ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యను దర్శి నియోజక వర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పరిష్కరించారు. దర్శి నగర పంచాయతీలోని చింతలపాలెం గ్రామానికి ప్రస్తుతం రూరల్ కరెంట్ సప్లై ఉండగా వార్డు ప్రజల కోరిక మేరకు టౌన్ కరెంటు సప్లై ఇవ్వాలని గ్రామస్తులు కోరగా వెంటనే ఏర్పాటుచేసి గురువారం దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి చైర్మన్ పిచ్చయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహేష్, టిడిపి నాయకులు కనకం శ్రీనివాసరావు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు యాదగిరి వాసు. శోభారాణి. జూపల్లి కోటేశ్వరరావు, నారపుశెట్టి మధు, కత్తి నాగేశ్వరరావు, కనకం సైదా, కోటయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో నారాయణ సిఓ, ఒలంపియాడ్ ప్రభంజనం

### ఉత్తమ ఫలితాలతో విద్యార్థుల సత్తా

### అభినందించిన స్కూల్ యాజమాన్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 10వ తరగతి పరీక్షల్లో లాయర్ పేటలో నారాయణ సిఓ, ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలతో సత్తాను చాటారు. 597, 595, 594, 592, 591, 590, 590 వంటి అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు. 597 మార్కులతో పి.లక్ష్మీ సాహితి, 595 మార్కులతో యం. రోహి రాయ్, 594 మార్కులతో పి.శాన్వి, 592 మార్కులతో వి.దాక్షిగణేష్, 591 మార్కులతో జి.హాసిని విముద, 590మార్కులతో ఎ.శ్రీఅనీష్, పి.యశస్వినిలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. అలాగే 590కి పైగా 7 మంది 585కి పైగా 12 మంది 580 పైగా 22 మంది 550 పైగా 61 మంది విద్యార్థులు కనీవిని ఎరుగని ఫలితాలు సాధించారు. 545 మార్కులతో అత్యధిక సరాసరిని 100శాతం ఉత్తీర్ణతను కూడా సాధించింది. ఈ సంద ర్భంగా నారాయణ సిఓఅండ్ ఒలంపియాడ్ స్కూల్‌ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్ వలి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో ఎస్ఎస్సి ఫలితాలలో నారాయణ గ్రూప్‌ఆఫ్‌స్కూల్స్ ఎన్నడూ ముందంజలోనే ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నారాయణ స్కూల్స్ ఏజిఎం నర్రావుల పెద్దిరెడ్డి, కో ఆర్డినేటర్ దాసరి శ్రీహరి, పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు.

## శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థుల విజయకేతనం

కందుకూరు, మేజర్ న్యూస్: కందుకూరు పట్టణంలోని కోటారెడ్డి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూలు లో చదువుచున్న విద్యార్థిని రామాల వైష్ణవి (%ు చీ% 2518130301) 600 మార్కులకు గాను 593 మార్కులతో టౌన్ సెకండ్ సాధించింది. 590 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 6 మంది , 580 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 18 మంది , 570 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 24 మంది, 560 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 31 మంది, 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 37 మంది, 500 మార్కులకు పైగా సాధించిన మా విద్యార్థులు 65 మంది ఉన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో టౌన్ సెకండ్ సాధించిన రామాల వైష్ణవికి శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ సీమా, ఏ జి ఎం డాక్టర్ అంజయ్య అభినందనలు తెలిపారు. అభినందన సభకు ఆర్ ఐ వై అనిల్ కుమార్, కో - ఆర్డినేటర్ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ బి సురేష్, అకడమిక్ డీన్ బ్రహ్మయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శివయ్య, టెన్త్ క్లాస్ ఇంచార్జ్ మోహనరావు మరియు ఏఓ సురేష్ నాయుడు పాల్గొన్నారు.



# సత్యసాయి ట్రస్ట్ సేవలు అభినందనీయం

### - రిమ్స్‌లో నిత్య అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల -





ఒంగోలు, మేజర్‌న్యూస్ : రిమ్స్ వైద్యశాలలో సత్య సాయి అన్నదాన కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. అన్నదాన కేంద్రానికి అన్ని రకాల సహకారం అందిస్తామని, మానవ సేవే మాధవ సేవ అనే అర్థానికి సత్య సాయి వాలింటీర్లు నిదర్శనమని పేర్కొన్నారు. సత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత భోజన శాలలో స్టీమ్ కుక్ యంత్రాలను ఆయన ప్రారంభించారు. నిత్యం వందలాది మందికి భోజనం పెడుతున్న నిర్వాహకులను ఆయన అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సూపరిండెంట్ డా. కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ డా. ఏడుకొండలరావు, సిఎస్ఆర్ఎంవో డా మాధవి లత, డా. చెంచయ్య, నిర్వాహకులు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# నల్లబర్లీ పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలి

### లేని పక్షంలో మే 5న 'చలో సిఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం

### సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు హెచ్చరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో నల్ల బర్లీ పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో నల్ల బర్లీ పొగాకు రైతుల పట్ల వ్యాపారులు దుర్మార్గంగా వ్యవహరించి దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది నల్లబర్లీ పొగాకును సరాసరిన రూ.15వేలుకు కొనుగోలు చేస్తే, ఈ ఏడాది మాత్రం కేవలం రూ. మూడు నుండి నాలుగు వేలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఇదేమని ప్రశ్నిస్తే అధిక విస్తీర్ణంలో సాగు చేశారని, అంతర్జాతీయంగా బర్లీ పొగాకు డిమాండ్ లేదని మోసపూరిత మాటలను చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీల కుట్రలను రైతులు ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వీరారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, ఉపాధ్యక్షులు పరిటాల కోటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోడూరి హనుమంతరావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమ రెడ్డి, రెడ్ స్టార్ విప్లవ రైతు సంఘం నాయకులు భీమవరపు సుబ్బారావు, జిల్లా రైతు కూలీ సంఘం నాయకులు కోడూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్, డైమెండ్స్ ప్రత్యేక ఆఫర్లు



ఒంగోలు, మేజర్‌న్యూస్: బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మల బార్ గోల్డ్, డైమండ్స్, అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లను సగర్వంగా ప్రకటించింది. ఈ శుభ సందర్భాన్ని మరింత చిరస్మరణీయంగా మార్చడా నికి విలువ, నమ్మకం, శ్రేష్ఠతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్, తమ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డీల్స్ అందిస్తోంది. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా, బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25శాతం వరకు తగ్గింపు, ప్రీషియస్ స్టోన్స్, అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25శాతం తగ్గింపు, వజ్రాల విలువ పై 25శాతం వరకు తగ్గింపు అందిస్తోంది మలబార్ గోల్డ్, డైమండ్స్ (షరతులు వర్తిస్తాయి). ఎంతో విలువైన వృత్తి నైపుణ్యం మేళవించిన ఆభరణాలలో విని యోగదారులు పెట్టుబడి పెట్టడానికి, ఈ పండుగ ఆఫర్లు అసాధారణమైన అవకాశాలను కల్పిస్తు



న్నాయి. ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరింత లాభదాయకంగా మార్చడానికి, అడ్వాన్స్ బుకింగ్లతో ఉచితంగా వెండి నాణెం అందిస్తోంది. ఈ పండుగ సందర్భం ప్రాముఖ్యతకు అనుగుణంగా ఉండాలని మలబార్ గోల్డ్, డైమండ్స్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పండుగ కాలంలో ఆలోచించ దగిన, అర్థవంతమైన కొనుగోళ్లు చేయడానికి వినియోగదారులకు వీలు కల్పిస్తుంది.

# ఘనంగా ఎస్‌విఐటి కంప్యూటర్ ఎడ్యుకేషన్ ప్రారంభం

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాథపురం లోని సబ్‌స్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీఐటి కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్ ను గురువారం మండల విద్యాశాఖాధికారి మామిళ్లపల్లి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో అడ్వాన్స్ కోర్స్ లు అందించడం అభినందనీయమన్నారు. ఎస్విఐ టి కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్ డైరెక్టర్లు



బి వెంకటేశ్వర రెడ్డి, రేణుక రెడ్డిలు మాట్లాడుతూ ఎటువంటి కోర్సులైన ప్రారంభ ఆఫర్ హూ 1000 రూపాయలు నుండి ప్రారంభమవుతుంది అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డిని డైరెక్టర్లు వెంకటే శ్వర్ రెడ్డి ,రేణుక రెడ్డిలు పూలమాలలు వేసి శాలు వాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఉమ్మడి గుంటూరు జిల్లా బీచ్ కబడ్డీ జట్టు ఎంపిక

బాపట్ల, మేజర్‌న్యూస్: కబడ్డీ సీనియర్ ఇండియా క్యాంపు కి ఎంపికైన పొట్ల గోపీచంద్ ని సన్మానించారు ఉమ్మడి గుంటూరు జిల్లా కబాడీ కమిటీ సభ్యులు. అనంతరం మే 2,3,4 తారీఖుల్లో కాకినాడలో జరగనున్న అంతర్ జిల్లాల 12వ మహిళల పురుషుల బీచ్ కబడ్డి జట్లను స్థానిక మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో ప్రకటించారు వ్యాయామ ఉపాధ్యాయులు కత్తి శ్రీనివాసరావు. పురుషుల విభాగం 9మంది మహిళా విభాగం 6 గురు వివరాలు ఇలా ఉన్నాయి.పురుషులు : ఏ గోపి గుంటూరు,పి గోపి పల్నాడు,కే శ్రీకాంత్ రెడ్డి కర్లపాలెం, కే కృష్ణారెడ్డి బాపట్ల, శ్రీనివాసులు బాపట్ల, హరికృష్ణ బాపట్ల, ఆగిరీష్ రెడ్డి కర్లపాలెం, నంద కృష్ణ గుంటూరు, జనార్దన్ రెడ్డి. మహిళల కబడ్డీ జట్టు షేక్ కరిష్మా గుంటూరు, ప్రవల్లిక బాపట్ల, 3)షేక్ రేష్మ గుంటూరు, కే సారిక బాపట్ల, షేక్ షాజహాన్, గుంటూరు,కార్తీక బాపట్ల. ఈ కార్యక్రమం లో ఉమ్మడి గుంటూరు జిల్లా కబడ్డీ సెక్రటరీ ఎం సుబ్బరాజు, పీడీ బి రాధాకృష్ణ, పీడీ వైయస్సార్ ప్రసాద్, పీడీ కత్తి శ్రీనివాసరావు, డి సాంబశివరావు, కోచ్ బి శైలజ, యమ్.సాయి కుమార్, యమ్ లక్ష్మీ తిరుపతమ్మ పాల్గొన్నారు.



## దుత్తా బాల ఈశ్వరయ్యను సన్మానించిన టిడిపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు కో–ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు అధ్యక్షులుగా నియమితులైన దుత్తా బాల ఈశ్వరయ్యను టిడిపి నాయకులు గురువారం పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా ఎన్నిక కావడంపై ఆయనకు టిడిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో దక్కిన పదవికి న్యాయం చేస్తానని రైతులకు ప్రజలకు మేలు చేసేలా పనిచేస్తానని ఈ సందర్భంగా బాల ఈశ్వరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్స్, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై తల్లిదండ్రులకు కౌన్సిలింగ్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి శ్రీ సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ ఖాజావలి, హనుమంతునిపాడు ఎస్ఐ మాధవరావు ఆధ్వర్యంలో కనిగిరి టౌన్‌లో పామూరు బస్టాండ్ సెంటర్ నందు సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు వెహికల్ చెకింగ్ చేస్తున్న క్రమంలో పలువురు మైన డ్రైవింగ్ చేస్తూ పట్టుబడినందున అంతట వారిని, వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ చేసి ఇకపై ఎలాంటి చర్యలు పునరావృత్తమైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మైనర్ల తల్లిదండ్రులకి తెలియజేస్తూ, వివిధ పత్రాలు లేని వాహనదారులకి జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చెవుల వెంకటేశ్వర్లుని పరామర్శించిన అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రాపురం గ్రామవాసి చెవుల వెంకటేశ్వర్లు రోడ్ ప్రమాదనికి గురికాగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ నందు పరామర్శించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



బాపట్ల, మేజర్‌న్యూస్: అంజుమన్ మసీదు ప్రాంగణంలో పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ మాట్లాడుతూ భవిష్యత్తులో తమ తల్లిదండ్రులు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల పురోగతికి బాటలు వేయాలన్నారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది జమ్రుద్ భాష మాట్లాడుతూ చదువులో పదవ తరగతి అనేది తొలిమెట్టన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో విద్యారంగంలో రాణించాలన్నారు .అంజుమన్ కమిటీ ముస్లింలకు చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు .డాక్టర్ మొహమ్మద్ అజ్మతుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన షేక్ జహూరా 600 మార్కులు గాను 593 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారన్నారు. అనంతరం అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో 10 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థిని విద్యార్థులైన అమన్ అలీ ఖాన్, షేక్ షర్మిల, షేక్ ముస్కాన్ ,పటాన్ లియాకత్ ఖాన్ ,షేక్ షబీనాలను దుస్సాలువ, పూల గుచ్చాలతో సన్మానించి ఒక్కొక్కరికి రూ 2000/బి నగదు బహుమతి తో పాటు నిఘంటువులను బహుకరించారు. కార్యదర్శి అబ్దుల్ కరీం,సంయుక్త కార్యదర్శి మహమ్మద్ రఫీ ,ఉపాధ్యక్షులు బాజీవలి ,సభ్యులు అబ్దుల్ మజీద్, సత్తార్, ఖాసీం, షేక్ ఆదం,పెద్దలు షంషీ ఆజం, షేక్ ఆసిఫ్ ,జానీ, షేక్ సలీం, మహమ్మద్ ఖాన్, ముస్లిం సోదరులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వారసత్వ బైలాస్‌కు శ్రీకారం



బాపట్ల, మేజర్‌న్యూస్: మరో కొన్ని సహస్రాబ్దాల పాటు భావనారా యణ స్వామి దేవాలయ కట్టడాల పరిరక్షణకు అవసరమైన వారసత్వ బైలాస్ రూపొందిస్తున్నామని ఇంటాక్ (ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్) జాతీయ వారసత్వ డైరెక్టర్ ఏ విజయ చెప్పారు. గురువారం ఢిల్లీ నుండి వచ్చిన ఇంటాక్ బృందం దేవాలయాన్ని సందర్శించింది. ఇటువంటి చారిత్రకమైన దేవాలయాల అద్భుత వారసత్వాన్ని కొనసాగించుటకు ఆర్కిలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా వారితో కలిసి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. దేవాలయం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఉన్న పలు వారసత్వ కట్టడాలను వారు సందర్శించారు. ఇందులో భాగంగా శ్రీపాద, నోరి, కంభంపాటి, దేశరాజు వారి భవనాలను వారు పరిశీలించారు. దేవాలయం తో పాటు, వాటన్నిటినీ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఆమె వివరించారు.ఢిల్లీ నుండి వచ్చిన బృందంలో విజయతో పాటు, ఆర్కిటెక్ కన్జర్వేషనిస్ట్. దీప్తి శర్మ కూడా ఉన్నారు. ఈ బృందంతో పాటు ఇంటాక్ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, ఆర్కిలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు చెందిన డి ఫణీంద్ర విచ్చేశారు. వారికి ఇంటాక్ బాపట్ల జిల్లా కన్వీనర్ డాక్టర్ పి సి సాయిబాబు స్వాగతం పలికారు. బృందంలోని నలుగురు సభ్యులని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఘనంగా దేవాలయంలో సత్కరించారు. ఈ కార్యక్రమ ంలో ఫోరం సభ్యులు జీ వెంకటేశ్వర్లు,ఎం నరసి ంహారావు పాల్గొన్నారు. దేవాలయ వంశపా రంపర్య ధర్మకర్త దేశిరాజు రమణబాబు, శ్రీరామచంద్రమూర్తి, ఉమాదేవి, రాజేష్, ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్టీలు, దివ్యాంగుల కొరకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ప్రతినెల నాల్గవ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ సమస్యలు విన్నవించుకోవడానికి జిల్లాలో దివ్యాంగులు, ఎస్టీలు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కు రావచ్చన్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని ఎస్టీలు, దివ్యాంగులు గమనించాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 35 వెహికల్స్ సీజ్



కనిగిరి, మేజర్‌న్యూస్: మైనర్స్ డ్రైవింగ్ చేస్తున్న 35 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లు కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. మైనర్స్‌ని యాక్సిడెంట్ నుంచి కాపాడ్డమే కాకుండా మైనర్స్ వల్ల యాక్సిడెంట్స్ జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో కనిగిరి సబ్ డివిజన్ పరిధిలో గురువారం మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ డ్రైవ్ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 35 బైక్స్ పోలీసులు సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన బైక్స్ డేటా స్టేషన్ లో సేవ్ చేసి మళ్లీ ఇవే బైక్స్ మైనర్ డ్రైవింగ్‌లో దొరికితే ఈ సారి తల్లిదండ్రుల మీద కూడా చట్ట పరమైన కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఖాజావళి, హనుమంతునిపాడు ఎస్సై మాధవరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థినికి వాసవి క్లబ్ సన్మానం



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని వాసవి క్లబ్ గిద్దలూరు ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో భవనాసి వెంకట రామాంజనేయులు కుమార్తె భవనాసి వెంకట సాయి మోహిత గిద్దలూరు సాహితీ కాలేజీలో చదువుతూ 465/470 సాధించి స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించిన విషయము తెలుసుకొని గిద్దలూరు పట్టణ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సూరె రామచంద్రుడు, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ గర్రె సాహితీ శాలువాతో సన్మానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సూరే నాగేశ్వర రావు, మునగ నూరి సత్యనారాయణ, కొప్పరపు వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సూరే నాగేశ్వర రావు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యం లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం విద్యార్థులను మరింత మందిని ఉన్నత చదువులకు మార్గముగా మరికొంత మంది తయారు అవ్వడానికి కారణం అవుతుంది అని వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభినందించారు.

## శక్తి యాప్ మహిళలకు భద్రత: ఎస్పి



బాపట్ల, మేజర్‌న్యూస్: శక్తి యాప్ వినియోగించడం వలన మహిళలకు మరింత భద్రత చేకూరుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శక్తి యాప్ యొక్క ఉపయోగాలు, అందులో నిక్షిప్తం చెయ్యబడిన సమాచారం, వినియోగించు విధానం తదితర అంశాల గురించి మహిళలకు, విద్యార్థినిలకు విస్తృత అవగాహన కల్పించాలని శక్తి బృందాలను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని శక్తి బృందాలు వారి పరిధిలోని కళాశాలలు, కోచింగ్ సెంటర్స్, వ్యాపార సముదాయాలు, మాల్స్, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో మహిళలకు విధ్యార్ధినులకు శక్తి యాప్ గురించి వివరించి వారి మొబైల్ లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకొనే విధంగా విస్తృత అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో మహిళల రక్షణకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లలో మహిళల ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉమెన్ హెల్ప్ డెస్క్ పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ సమస్యలను చెప్పుకోవడానికి ఇబ్బందిగా భావించే మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి సఖి వన్ స్టాప్ సెంటర్ సేవల వినియోగం గురించి, అత్యవసర పరిస్థితులలో బాలబాలికలకు సంబంధించిన సమస్యలకు 1098, మహిళలకు సంబందించిన సమస్యలకు 181, పోలీస్ శాఖను సంప్రదించేందుకు 100/112, సైబర్ నేరాలకు గురైతే సంప్రదించవలసిన 1930, మత్తు పదార్ధాలకు సంబంధించిన సమాచారం అందించాడనికి 1972 హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి శక్తి బృందాలు అవగాహన కల్పించాయి.

# ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య: ఎమ్మెల్యే నరేంద్ర వర్మ




బాపట్ల, మేజర్‌న్యూస్: పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి హేయమైన చర్యని అన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు. కాశ్మీర్ పహల్గామ్ బైసరన్ వ్యాలి లో పర్యాటకుల పై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని బాపట్ల నియోజకవర్గ ఎన్.డి.ఎ కూటమి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండ భారతదేశం మొత్తాన్ని కన్నీటి సముద్రంలో ముంచి వేసింది ఈ దాడిలో 28 మంది అమాయక టూరిస్టుల ప్రాణాలు కోల్పోయారని అన్నారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య ఉగ్రవాద దాడులకు కచ్చితంగా భారత్ సమాధానం చెబుతుంది. కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అన్నారు. దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి ప్రభుత్వంతో పాటు దేశం మొత్తం అండగా ఉంటుంది. మన దేశంలో ఉగ్రవాదానికి స్థానం లేదు, మానవాళికి వ్యతిరేకంగా జరిగే ఇటువంటి అనాగరిక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా నిలబడదాం అని అన్నారు. మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఇదేనని తెలిపారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి క్రీడా వస్తువులు వితరణ



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొనే చిన్నారులకు ఉపయోగించేందుకు వివిధ రకాల ఆట వస్తువులను దాతలు పల్లపోతు బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు రాధాకృష్ణమూర్తి, శ్యాం ప్రసాద్ సుమారు రూ.5వేలు విలువ గల క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకురాలు డి.ధనమ్మ సమక్షంలో అందజేశారు. దాతల సేవా భావం అభినందనీయమని విద్యార్థులు చక్కగా చదువుకొని ఆదర్శంగా నిలవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిపల్లి సచివాలయాన్ని ఎంపిడిఓ తనిఖీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయమును ఆకస్మికముగా తనిఖీ చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగ సుబ్బరాయుడు ఆఫీసులో రికార్డులు పరిశీలించి పంచాయతీలో పలు సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది అందరూ సమయపాలన పాటించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వ సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం, డివిల్డిఓ శ్రీనివాసరెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పంచాయితీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎన్‌విఎల్ హనుమంతరావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న సర్పంచ్ ఖాదరబీబుజ్జి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని కోవిలంపాడు పంచాయతీ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి ఉత్తమసేవ అవార్డు అందుకున్నారు. గురువారం ఒంగోలులో జరిగిన పంచాయితీరాజ్ వేడుకల్లో రాష్ట్రపర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ చేతుల మీదుగా పంచాయితీరాజ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి జి.వీరభద్రాచారి, జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో సర్పంచ్ ఖాదరబీబుజ్జి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవల అవార్డు అందుకున్న సర్పంచ్ ఖాదరబీ బుజ్జిని పలువురు ప్రముఖులు, అధికారులు, పంచాయతీ ప్రజలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

## టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్‌కు ఘన సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భోజనవసతులకు సహకరించిన తెలుగుదేశం యువనాయకుడు, సి.యస్.పురం గ్రామపంచాయతీ వార్డు మెంబర్, సమాజ సేవకులు మన్నేపల్లి కార్తీక్ నాయుడును పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. బుధవారం రాత్రి పాఠశాల ఆవరణలో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నతస్థాయిలో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ఇటీవల వచ్చిన ఇంటర్మీడియట్, పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి. అనంతరం మన్నేపల్లి కార్తిక్ భోజనవితరణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పీ



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల గడియార స్తంభం సెంటర్లో ఒకటవ పట్టణ సీఐ సూరేపల్లి సుబ్బారావు సహకారంతో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రాన్ని చీరాల డిఎస్పి మహమ్మద్ మొయిన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై రాజ్యలక్ష్మి, ట్రాఫిక్ ఎస్ఐ పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయము, తాళ్లూరు నందు జరిగిన జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.హనుమంతరావు, కార్యాలయ సిబ్బంది మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

## పేస్‌లో కంట్రోల్ సిస్టమ్స్‌పై గెస్ట్ లెక్చర్

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 'కంట్రోల్ సిస్టమ్స్' అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా ఎ.పి.ఎస్పి డీసిఎల్, కావలిలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కందుల మాధవ వ్యవహరించారు. ఆయన తన ప్రసంగంలో కంట్రోల్ సిస్టమ్స్ ఆవశ్యకతను, కంట్రోల్ సిస్టమ్స్ రియల్ టైమ్ అప్లికేషన్స్‌ను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ త్రిపుల్-ఈ విద్యార్థులు ఇటువంటి గెస్ట్ లెక్చర్స్‌కి హాజరవడం వలన నూతన విషయాల మీద అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.కె. మూర్తి మాట్లాడుతూ ఇటువంటి గెస్ట్ లెక్చర్స్ విద్యార్థుల కెరీర్ పరంగా ఎంతో లాభదాయకం అని, వినియోగించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. డీన్ అకాడమిక్స్ డాక్టర్ సి.వి.సుబ్బారావు డీన్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్.వీరాం జనేయులు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప అక్కెష్, కాలేజ్ మేనేజ్మెంట్ శ్రీ. మద్దిశెట్టి కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో త్రిపుల్-ఈ విభాగాధిపతి, కన్వెనర్ బి.నాగరాజు, కో-ఆర్డినేటర్ కె.వి. నారాయణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చివుకుల శేషశాస్త్రి స్మారక సభను జయప్రదం చేయండి



బాపట్ల, మేజర్‌న్యూస్: కామ్రేడ్ చివుకుల శేషశాస్త్రి స్మారక సభను జయప్రదం చేయాలని కోరారు బాపట్ల చివుకుల శేషశాస్త్రి స్మారక కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్. బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ జిల్లా కార్యాలయంలో చివుకుల శేషశాస్త్రి స్మారక కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ చివుకుల శాఖశాస్త్రి స్మారక కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల గౌరవప్రదమైన జీవనం కోసం నిరంతరం తపించిన కామ్రేడ్ శేషశాస్త్రి 75 వ వర్ధంతి మే 12 న కా.శేషశాస్త్రి సెంట రులో (చీలు రోడ్డు సెంటరు) జరుగుతుంది. ప్రజల హక్కులకై ప్రాణాలర్పించిన అమరులను స్మరించుకుందాం. ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని, సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రసాద్, సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు శరత్, బి ఎస్ పి నాయకుడు గుదే రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం

బాపట్ల, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వ గెజిట్ ప్రకారము, జిల్లాలోని షెడ్యూల్డు కులముల / షెడ్యూల్డు తెగల వారిపై జరుగు అత్యాచార కేసులు పరిశీలన మరియు నివారణ చర్యల కొరకు ఏర్పడిన జిల్లా విజిలెన్సు, మానిటరింగ్ కమిటీని బాపట్ల జిల్లా నందు నూతన కమిటీ ఎంపిక చేయవలసియున్నది. కనుక ఈ దిగువ పేర్కొనబడిన వారు దరఖాస్తు చేసుకొనవచ్చును. యస్.సి./యస్.టి సభ్యులు(నాన్ ఆఫిషియల్ మెంబర్స్ ) అనధికార సభ్యులు -5, యస్.సి/యస్.టి., కాని ఇతర కులమునకు చెందిన వారు (ఎన్జీవో)-3, కావున, షెడ్యూల్డు కులముల / షెడ్యూల్డు తెగల వారి పై సామాజిక సేవా దృక్పథం, పౌరహక్కుల, చట్టం, అత్యాచార నిరోధక చట్టాల పై అవగాహన కలిగి ఉండి, ఆసక్తి, సేవా భావము కలిగిన వారు ఇది వరకు చేపట్టిన సాంఘిక సేవా కార్యక్రమాల వివరాలను తగిన ఆధారాలతో బయోడేటాను జత చేసిన దరఖాస్తులను తేది.03.05.2025, సాయంత్రం 5.00 లోగా జిల్లా యస్.సి. సంక్షేమ, సాధికారత అధికారి వారి కార్యాలయము, సాంఘిక సంక్షేమ శాఖ, బాపట్ల ఆర్ట్స్, సైన్స్ కాలేజ్ ప్రాంగణం, బాపట్ల జిల్లా, బాపట్ల, పిన్ కోడ్ 522101 నందు కార్యాలయపు పనివేళల యందు స్వయంగా అందచేయవలసినదిగా కోరడమైనది.